పడిలేచే కెరటం చూడు పడుచు పిల్ల బింకం చూడు

తొంగిచూచు సిగ్గులు చూడు పొంగుతున్న అందం చూడు ॥ పడిలేచే ॥

వెన్నెలా బిగిసే వేల వన్నెలు మెరిసే వేల

చందామామా పరుగులు చూడు చల్లగాలి ఆరడి చూడు ॥2॥

మిసమిసల చిన్నెలు చూడు ఉసిగొలిపే హృదయం చూడు ॥ పడిలేచే ॥

పరులెవరూ లేని చోట పరువాలు పూచే చోట

కరుగుతున్న కాలం చూడు పెరుగుతున్న ఆశలు చూడు ॥2॥

మరుగులేని మమతలు చూడు మనసుంటే నన్నే చూడు ॥ పడిలేచే ॥



www.telugulyrics.org